# దాతృత్వ హృదయపు కృప

## The Grace of a Giving Heart

*"మనుష్యులకు కనబడవలెనని వారి యెదుట మీ నీతికార్యము చేయకుండ జాగ్రత్తపడుడి; లేని యెడల పరలోకమందున్న మీ తండ్రియొద్ద మీరు ఫలము పొందరు." మత్తయి 6:1.*

### ఉపోద్ఘాతం

లోకంలో ఉన్న ప్రజల కొరకు మనం ఉప్పు వలె మరియు వెలుగు వలె పని చేస్తూ దేవుని నీతిని జరిగించాలని యేసు మనల్ని కోరుతున్నాడని మత్తయి, ఐదవ అధ్యాయం యొక్క అభ్యాసంలో మనం గ్రహించాము. అయిననూ, ఆరవ అధ్యా యంలో "మనుష్యులకు కనబడవలెనని" మన నీతికార్యములను జరిగించుటను గూర్చిన హెచ్చరికతో యేసు ప్రారంభిస్తున్నాడు. ఒక క్రైస్తవుని బహుమానం యొక్క మూలమును గూర్చి యేసు స్పష్టంగా పరిగణిస్తున్నాడు. మనం చేస్తున్న దాని కోసం మనం కలిగియున్న ఉద్దేశం మనకు బహుమానమివ్వవచ్చు లేక ఇవ్వకపోవచ్చు. ఆత్మీయ ఎదుగుదల యొక్క ప్రతిఫలం మన "స్వభావము" యొక్క పనిచేసే లక్షణంగా మారవచ్చు లేక మారకపోవచ్చు, కాని పరలోకంలో మన కోసం నిధి ఉంటుంది. మనం చేసేది ఎందుకు చేస్తున్నాం? మత్తయి 6:1-18లో యేసు అడుగుచున్న ప్రశ్న ఇదే.

భూమి మీద అంత్యదినముల సమయంలో మనం జీవిస్తున్నాము. యేసు మనకు రాజైయున్నాడు మరియు క్రైస్తవులు దేవుని కుమారులైయున్నారు. దేవుడు మనకు ఒక క్రొత్త నిబంధనను ఇచ్చాడు. ఆయన తన ఆత్మీయ నియమాలను మన హృదయాలపై మరియు మనస్సులపై వ్రాయాలని కోరుతున్నాడు. మనం జీవిస్తున్న ఈ సమయం మరియు యేసు యొక్క ఆనాటి శ్రోతలైన యూదుల సమయాన్ని గూర్చిన తేడా ఏమిటి? యేసు బోధలు బయటకు కన్పించే క్రియలతో కంటే వైఖరులతోను మరియు ఉద్దేశాలతోను పనిచేసేవైయున్నవి. మన ఉద్దేశాలు మరియు వైఖరులు ఆయన బోధలపై ఆధారపడియున్నట్లయితే, అప్పుడు మనం చేసే పనులు దేవునికి సంతోషంగా ఉండి మన స్వభావానికి ప్రతిఫలమునిస్తాయని ఆయనకు తెలుసు.

మనమందరం కోరుకునేది సంతోషము. ఒక ప్రతిఫలం అర్థవంతమైనదిగా ఉండాలంటే మనల్ని సంతోషపెట్టే గురిని అది తప్పక ఇవ్వాలి. మనుష్యులు చూడటం కాదు కాని దేవుని చేత చూడబడే మన నీతిని సాధకము చేసినందుకు మనం పొందే ప్రతిఫలము మనకు సంతోషాన్ని అనుగ్రహిస్తుంది. సంతోషం యేసు యొక్క వైఖరులను కలిగియుంటుంది. ఆయన మనకు శ్రోత వలె ఉండగా మనం నీతి కార్యాలను ప్రదర్శించినప్పుడు ఈ వైఖరులను మనం వృద్ధి చేసుకొనుచూ ఉండగా దేవుడు మనకు బలాన్ని ఇస్తాడు. మనకు కేవలం దేవుడు మాత్రమే వీక్షకునిగా లేదా శ్రోతగా తప్పక పరిగణించబడాలి. "ఇరుకు మార్గం"పై ఉన్న మన గమనాన్ని నిలిపియుంచు నట్లు మన గుణాన్ని పూర్తిగా బలపరచుటకు మనుష్యుల నుండి వచ్చే ప్రతిఫలములు తగినవికావు.

నీతిని సాధకము చేసే చాలా సాధారణమైన మూడు యూదా శ్రోతల పద్ధతులను యేసు ఎన్నుకున్నాడు. అవి దానములివ్వడం, ప్రార్థన మరియు ఉపవాసము. ఈ పాఠంలో మనం దానములివ్వడం గురించి చర్చించుకుందాం మరియు మిగిలిన రెండు అంశాలను రెండు & మూడు పాఠాలలో చర్చించుకుందాం.

### పాఠం

సరైన ఉద్దేశంతో సాధకము చేస్తే దానములివ్వడం అనేది గుణాన్ని బల పరుస్తుందని తెలియజేయడమే మన పాఠ్యోద్దేశం. దయచేసి చదవండి. మత్తయి 6:2-4.

ఆదాము హవ్వల పతనం తర్వాత ఇవ్వడం అనేది దేవుని ప్రజల కోసం ఎల్లప్పుడూ తన ప్రణాళికలో ఒక భాగంగా ఉంది. దేవుడు తనకు తాను దానముల అవసరత లేనివాడు, గనుక దేవుని పేరట ఇవ్వడం అనేది తప్పకుండా ఇచ్చేవారి ఆత్మీయ ఎదుగుదల కోసం మరియు పొందేవారి భౌతిక లేక ఆత్మీయ అవసరతల కోసమైయుండాలి. మనం ఇవ్వడమనేది అవసరతలో ఉన్నవారికి లాభమైనప్పటికిని, మనమిచ్చే దాని కోసం ఉన్న మన ఉద్దేశంపై ఇచ్చేవానిగా మనం పొందు బహుమానం ఆధారపడియుంటుంది. కాబట్టి, మన స్వంత మంచి కొరకు, అలాగే ఇతరుల మంచి కొరకు దానములివ్వడం అనే దానిని దేవుడు క్రైస్తవ సేవలో ఒక భాగంగా చేసాడు. అయినా సరే, ఇతరులు అనే మాటలో దేవుడు కూడా ఉన్నాడు. కొరింథులో ఉన్న క్రైస్తవులకు అపొస్తలుడైన పౌలు వ్రాసిన పత్రికలో అతడు దీనినంతటిని మనకు సంభవింపబోయే దానితో వ్రాసాడు:

*ఏలయనగా ఈ సేవను గూర్చిన పరిచర్య పరిశుద్ధుల అక్కరలకు సహాయము కలుగజేయుట మాత్రము కాకుండ, అనేకులు దేవునికి చెల్లించు కృతజ్ఞతాస్తుతుల మూలముగా విస్తరించుచున్నది. ఏలాగనగా క్రీస్తుసువార్తను అంగీకరింతుమని ఒప్పుకొనుటయందు మీరు విధేయులైనందుచేతను, వారి విషయమును అందరి విషయమును ఇంత ఔదార్యముగా ధర్మము చేసినందుచేతను, ఈ పరిచర్య మూలముగా మీ యోగ్యత కనబడినందున వారు దేవుని మహిమ పరచుచున్నారు. మరియు మీ యెడల దేవుడు కనుపరచిన అత్యధికమైన కృపను చూచి, వారు మీ నిమిత్తమై ప్రార్థన చేయుచు, మిమ్మును చూడవలెనని ఎక్కువ కోరిక గలవారైయున్నారు. చెప్పశక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము. 2 కొరింథీ. 9:12-15.*

మన వాక్య భాగంలో యేసు ఉద్దేశాన్ని గూర్చి చక్కగా వివరించిన అపొస్తలుడైన పౌలు ఆ వ్యక్తులలో ఒకడై యుండవచ్చు అంటే ఒకే వర్తమానాన్ని అనేక సార్లు యేసు మరలా మరలా చెప్పిన దానిని విన్న ఆ యూదులలో పౌలు ఒకడైయుండవచ్చు. దానములు ఇవ్వడాన్ని యూదులలో చాలామంది నాయకులు చెడు ఉద్దేశంతో జరిగించారని యేసు నమ్మాడు. అలాగే వారి ప్రార్థనలలో పలికే మాటలను గూర్చి మరియు ఉపవాసం చేయటాన్ని గూర్చి ఆయన అదే విధంగా నమ్మాడు (మత్తయి 15:8; 23:5,6, 23-28; లూకా 18:9-14). ఒక సులభమైన దానిని ఇశ్రాయేలీయులు అర్థం చేసుకునేటట్లు భూమి మీద యేసు పరిచర్య చేస్తున్నప్పుడు ఆయన బాగా కష్టపడ్డాడు. అదేమిటంటే "వెలుపలినుండి లోపలికి పోయి మనుష్యుని అపవిత్రునిగా చేయగలుగునది ఏదియు లేదు గాని, లోపలి నుండి బయలు వెళ్ళునవే మనుష్యుని అపవిత్రునిగా చేయుననెను." మార్కు 7:15-16.

4వ భాగం యొక్క ఉపోద్ఘాతంలో ఒక వివేకం గల "స్వభావము"ను కలిగియుండే నిమిత్తం"తేటగా" నున్న కన్నును/"నిష్కాపట్యమైన" కన్నును ఎలా కలిగియుండాల్సిన అవసరం ఉందో అర్థం చేసుకున్నాం. వివేకం గల క్రైస్తవుడు కేవలం ఒక సంఘ భవనంలో కూర్చొని దేవుడ్ని మాత్రమే ఆరాధించడు. వారానికి ఒకసారి గాని మూడు సార్లు గాని ప్రేమను గూర్చి మనం ఊరకనే అభ్యసించము. మనం "కుంచము" క్రింద నుండి బయటికి వచ్చి లోకానికి దేవుని రాజ్యాన్ని గూర్చి మరియు దేవుని హృదయంలో ఆయన బిడ్డల వలెనున్న వారి స్థానాన్ని గూర్చి చెప్పాలి (మత్తయి 5:15). దీనిని నిశ్చయించుకొనుటకు ఆకాశము మరియు భూమి యొక్క వాస్తవికతను "నిష్కాపట్యమైన" లేక "తేటగా" నున్న కన్నుతో చూడాలి. అంటే మనం ఎదుర్కొను పరిస్థితులను యేసు బోధించిన జీవ సూత్రాలతో చూడాల్సిన అవసరత ఉంది. నశించిన దానిని వెదకి రక్షించే ఆయన పరిచర్యలో మనం కూడా పాలిభాగస్తుల మవుతామని దీని భావం.

అంటే మనం "దైవ భక్తితో కూడిన దృష్టి"ని దత్తత తీసుకోవాలి. దైవభక్తి అంటే ఆర్థికమైన లాభసాధకమని మతవ్యాపారంలో ఉన్న కొందరు తలస్తున్నారు. "సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమై యున్నది. మనమీలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసికొనిపోలేము." 1 తిమోతి 6:6,7. "యూసెబెయా" (eusebeia) అనే గ్రీకు పదం నుండి దైవభక్తి అనే మాట తర్జుమా చేయబడింది. ఇది రెండు పదాల కలయిక, "యూ" (eu) అంటే మంచి (well) మరియు "సెబొమా" (seboma) అంటే "భక్తిగా నుండుట" (to be devout). ఇదంతయు కలిసి, దేవుని -సంరక్షణా వైఖరిచేత వివరించబడు దయను సూచిస్తుంది, అది దేవునికి బాగా సంతోషాన్ని కలుగజేస్తుంది.

సౌలు మార్పు చెందలేనివాడైయుండెను, కాని యేసే క్రీస్తు అని అతడు ఒప్పింపచేయబడినప్పుడు అతడు జీవమును గూర్చిన ఆయన బోధలను స్వీకరించాడు, మరియు అపొస్తలుడైన పౌలుగా నియమించబడ్డాడు (అపొ. కార్య. 9:4-16). అప్పుడు కూడా పౌలుకు సహాయం చేయుటకై దేవుడు పరిశుద్ధాత్మను పంపించాడు "మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము." 1 కొరింథీ. 2:13. కాబట్టి, క్రైస్తవ దాతృత్వంలో ఏమి ఉందో అర్థం చేసుకోవడానికి పౌలు సహాయాన్ని పొందుదాము:

1. క్రైస్తవ దాతృత్వం అనేది పాత నిబంధన దశమ భాగపు భావంలో ఒక ఆజ్ఞ కాదు. యూదులే దశమ భాగమునిచ్చినట్లయితే, మరి క్రైస్తవులు ఇంకెంత ఇవ్వాలి అనే ఆలోచనతో కొంతమంది సంఘ నాయకులు మరియు ఉపదేశకులు ఆడుకుంటున్నారు. వారు చెప్పే దానిలో ఏదో కొంత సత్యమున్నప్పటికినీ, క్రైస్తవ దాతృత్వం కొరకైన ఉద్దేశానికి సంబంధించి వారు గుర్తును కోల్పోతున్నారు. "మీరు ఈ కృపయందు కూడ అభివృద్ధిపొందునట్లు చూచుకొనుడి" అని అపొస్తలుడైన పౌలు కొరింథీ క్రైస్తవులకు చెప్పిన తర్వాత, అతడు ఇలా అంటున్నాడు, "ఆజ్ఞాపూర్వకముగా మీతో చెప్పుటలేదు; ఇతరుల జాగ్రత్తను మీకు చూపుటచేత మీ ప్రేమ యెంత యదార్థమైనదో పరీక్షింపవలెనని చెప్పుచున్నాను." 2 కొరింథీ. 8:7,8. ప్రేమ అనేది హృదయపు స్థితిగా నుండినప్పుడు, ఒక ఆజ్ఞ అవసరం కాదు. అయితే కేవలం ప్రశ్నలు ఇలా ఉంటాయి; "నేను ఇవ్వడానికి ఎంత అవసరమైయుంది మరియు ఇవ్వడానికి నాకు ఎంత అందుబాటులో ఉంది?."
2. "తేటగా"నున్న దృష్టితో ఇవ్వడమనేది ఇచ్చేవాని హృదయంలో ప్రేమను (అగాపే) అభివృద్ధిపరచుకొనుటకు సాధకమైయుంది. పౌలు చెప్పిన చెప్పశక్యము గాని వరము ఇదే. మత్తయి 5:43-48 యొక్క మన అభ్యాసంలో ప్రేమను గూర్చి ఉన్న 3వ భాగం చివరి పాఠాన్ని దయచేసి మరొకసారి చూడండి.
3. ప్రేమ అనేది ప్రసరించే ప్రక్రియ. ఇతరుల అవసరతలను చేర్చుకొనుటకు క్రైస్తవులమైన మనం అహం అనే అవధులను విస్తరింప చేసినప్పుడు, మనం పెద్ద స్థాయిలో అభివృద్ధి చెందుతాము. మనం ఈ సూత్రాన్ని కండరాలు రూపొందిన విధానంలో అర్థం చేసుకుంటాము. మన శరీరాలలో ఇప్పటికే మనం కలిగియున్న కండరాల అవధులను విస్తరింపచేయటానికి కష్టపడాలి. అవి పెద్దవిగా మారటానికి మార్గం ఇది మాత్రమే. సోమరులైన ప్రజలకు బలమైన కండరాలు ఉండవు. అదే విధంగా ప్రేమించటం వలన ప్రేమను అభివృద్ధిపరచుటకు కష్టపడాలి. ఒక వ్యక్తిని పైకెత్తుటకు మరియు మరొక వ్యక్తి ఆత్మీయ ఎదుగుదలకు ఉన్న ఉద్దేశం కొరకు క్రియ చేయుటకు ప్రేమ, ఇష్టాన్ని కలిగియుంటుంది. "క్రియ చేయడానికున్న చిత్తము" (will to act) అనేది అంత తీవ్రమైన

వాంఛ, అది కార్యం అని తర్జుమా చేయబడింది. ప్రేమించుటకు వాంఛ అనేది ప్రేమ కాదు. ప్రేమ అనేది చిత్తము యొక్క క్రియ. అది లోపల ఉండే ఆలోచన మరియు బయటికి జరిగే కార్యమై వుంది (2 కొరింథీ. 8:10-12). ప్రేమ అనేది స్వలాభాపేక్ష లేకుండా ఇతరులకు సహకరించునది. అయితే ఒక్క విషయంలో మినహాయింపు ఉంది- ప్రేమ యొక్క మన స్వంత అభివృద్ధి దేవుని యొద్ద నుండి ఒక బహుమానం వలె రావాలి. మనం ప్రేమించటాన్ని ఎన్నుకుంటాము. మనం ప్రేమించుటను ఎన్నుకోనట్లయితే అవకాశం వచ్చినప్పుడు మనం ప్రేమించము. ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండు నిమిత్తం ప్రేమించటం తప్ప గుణాన్ని బలపరచేది మరొకటి ఉండదు. దేవుని కుమారుని వలె ఉన్న క్రైస్తవ అభివృద్ధిలో "ఇవ్వడం" కూడా ఒక భాగమనేది ఒక కారణం. ఇది ప్రజలందరూ చేయగల ఒక కార్యక్రమమై వుంది. మాసిదోనియ సంఘాలు ఇలా చేసాయి: "వారు బహు శ్రమ వలన పరీక్షింపబడగా, అత్యధికముగా సంతోషించిరి. మరియు వారు నిరుపేదలైనను వారి దాతృత్వము బహుగా విస్తరించెను." 2 కొరింథీ. 8:2.

4. మన రాజైన యేసుక్రీస్తునకు సేవ చేసిన అపొస్తలులు, అవసరత స్పష్టంగా చెప్పబడనంతవరకు క్రైస్తవులను ఇవ్వమని అడగలేదు. మొదటే అవసరత కార్యక్రమం, తర్వాత ఇవ్వమని అడగటం ఉండాలి. ఎప్పుడైతే ఇది క్రమపరచబడుతుందో, సభ్యులు వారి హృదయాలలో మరింత ప్రేమను వృద్ధి చేసుకునేలా వారికొక అవకాశం ఇస్తుంది. ఒక కందరాన్ని విస్తరించు నట్లుగా ఇది వారి హృదయాలలో ఇప్పటికే ఉన్న ప్రేమ దానికదే విస్తరించు నట్లు చేస్తుంది. ఇది వారంలో మొదటి రోజు గనుక మరియు బైబిలు కూడా ఇవ్వమని చెప్తుంది గనుక వారు తప్పక ఇవ్వాలనే ఆలోచనను సంఘ సభ్యులకు చాలామంది సంఘ నాయకులు, ఉపదేశకులు మరియు బోధకులు చెప్పడం కనబడుతుంది. ఇది ఒక ఆచారం. ఇది గుణాన్ని నిర్మించుకొను కార్యక్రమం కాదు. ఇది భక్తిహీనమైనది.

5. అయినా సరే, ఆ బహుమానం పొందేటప్పుడు ఎవరో ఒకరు లాభాన్ని పొందు తారు. కొరింథీ సందర్భంలో వారు దేవుని ప్రజలు. ప్రేమను అభివృద్ధి చేసు కొనుటకు ఇతర ప్రజల అక్కరలే ప్రేరేపించేవైయున్నాయి. యెరూషలేములో ఉన్న పేద పరిశుద్ధులకు ఒక అవసరత ఉండెను మరియు వారి అవసరత తీర్చబడెను. అది ప్రజలలో ఉన్న రెండు స్వాభావిక అవసరతలు సంతృప్తి పరచబడిన విధానంలో సంతృప్తిపరచబడెను. ఆహారం కొరకు దేవునిచేత ఇవ్వబడిన అవసరత సంతృప్తిపరచబడింది. ఇచ్చే దాతలు వారి స్వంత ఆహారంలో కొంత ఇవ్వవలసినప్పటికిని, యెరూషలేములో ఉన్న అవసరత గల ప్రజలతో వారి సాంఘీక అంగీకరణను కాపాడుకున్నారు (2 కొరింథీ. 8:13)

6. 2 కొరింథీ. 9:12-15లో ఇచ్చే సందర్భం యొక్క ప్రతీ భాగం ఎలా పని చేసిందో చెప్పే పౌలు వివరణలో దేవునికి ప్రార్థనలు చేయబడ్డాయి. గ్రహీతలు (పొందినవారు) దేవుడ్ని స్తుతించారు. ఇచ్చేవారు సువార్తయందు వారికున్న విశ్వాసానికి విధేయులై యున్నారు గనుక వారు దేవుడ్ని స్తుతించారు. ఇచ్చేవారిపై మరియు వారి సహవాసంపై దేవుడు చూపిస్తున్న కృప కొరకై వారు దేవునికి కృతజ్ఞతలు చెల్లించారు. పేదలు పోషించబడ్డారు, ఇచ్చేవారు మరింత ప్రేమను వృద్ధి చేసుకున్నారు మరియు దేవుడు సంతోషించాడు. ఈ దాతృత్వ (ఇచ్చే) కార్యక్రమం యొక్క లాభాలు పౌలు చేత మరొక పత్రికలో సంక్షిప్తపరచబడ్డాయి. "ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు..." రోమా 12:2.

## సారాంశం

మన లేఖన భాగంలో దానములివ్వడాన్ని గూర్చి రెండు విభిన్నమైన హెచ్చరికలు ఇవ్వబడ్డాయి. **మొదటిగా**, దానమును గూర్చి బూర ఊదే వేషధారులవలె మనం ఉండకూడదని చెప్పబడింది. బహుశ, మనం యిచ్చిన దాని గురించి ఇతరులు తెలుసు కొనేలా సంఘంలోగాని వీధిలో గాని నిజానికి మనం ఎప్పుడూ బూర ఊదియుండము; అయినా, మనమిచ్చే బహుమానాలను గూర్చి ఇతరులు తెలుసుకునేలా మనం కొన్ని సార్లు మార్గాలను కనుగొంటాం. ప్రత్యేకంగా మనం కొంత మంది నుండి పేరు పొందాలని వారు తెలుసుకోవాలని ప్రయత్నిస్తాం. మనం ప్రతిఫలం పొందబోమని యేసు చెప్పలేదు. వాస్తవానికి, మనమొక ప్రతిఫలం పొందుతామని మనం దానిని సంపూర్తిగా కలిగియున్నామని ఆయన చెప్పాడు. ప్రజల నుండి మనం మెప్పును పొందియున్నాము. అయిననూ, మన కన్ను "తేటగా" (ఏక దృష్టి) లేనట్లయితే, ప్రతిఫలము దేవుని నుండి రాలేదు; అది మనం మెప్పించాలని కోరుకుంటున్న వారి నుండి వచ్చింది. అది మానవుల నుండి వచ్చింది (యోహాను 5:44). అననీయ మరియు సప్పీరా గొప్ప దాతృత్వం గలవారు. మొదటి విశ్వాసులైన వారిని పోషించుటకు వారి ఆస్తిని అమ్మేసారు. అయితే వారు ఒక "ద్వంద -దృష్టి"తో ఇచ్చారు గనుక వారు దేవుని చేత మృత్యువాత పడ్డారు. వారు ఇతరుల అవసరతకు సహాయపడాలనే మనుష్యుల మెప్పును కోరుకున్నారు (అపొ. కార్య. 5:1-11). "సంఘ మంతటికిని, ఈ సంగతులు వినిన వారికందరికిని మిగుల భయము కలిగెను." నేటి క్రైస్తవులపై కూడా ఇదే ప్రభావం ఉండాలని ఈ మాట ఉద్దేశించబడింది.

మనం చేసే ప్రతి మంచి పనిని రహస్యంగా దాచాలని యేసు మనకి చెప్పాడా? లేదు, ఎందుకంటే మత్తయి 5:16లో "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" అని ఆయన చెప్పాడు. మన దాతృత్వాన్ని ఇతరులు చూడటాన్ని బట్టి దేవుని యొద్ద నుండి వచ్చే మన

ప్రతిఫలం రాకుండా మానదు. ఇది చర్చించదగ్గ విషయం కాదు. అయితే చర్చంతయు ఉద్దేశాలను గూర్చియైయున్నది. ఇతరుల నుండి మెప్పు పొందడానికి ఇవ్వడం అనేది జరిగినప్పుడు అది తప్పుడు ఉద్దేశంతో జరిగినట్లవుతుంది. మన సాంఘిక అంగీకరణ అవసరతను గూర్చి యేసు జాగ్రత్త కలిగియున్నాడు. మనం ఇతరులను ఒక అనుకూలమైన విధానంలో మెప్పిస్తాము, గనుక వారు మనల్ని అంగీకరిస్తారు. అయిననూ, మన సాంఘిక అంగీకరణ కోరికను తీర్చుకొనుటకు దాతృత్వము, ప్రార్థన లేదా ఉపవాసము అనే వాటిని మనం ఏ మాత్రం ఉపయోగించకూడదు. మన దాతృత్వం కొరకైన ప్రతిఫలము వలె దేవునితో సాంఘిక అంగీకరణ యొక్క ప్రతిఫలాన్ని మనం పొందనవసరమైయున్నది. దేవుని యొద్ద నుండి మనం పొందే ప్రస్తుత ప్రతిఫలము మన స్వంత ఆత్మీయ ఎదుగుదలయే. ఇప్పుడు జీవితం శ్రేష్టమైనదిగా ఉన్నది ఎందుకంటే మనం ఇచ్చేవారము మరియు రాబోవు సమయంలో ఇది మరింత శ్రేష్టమైనదిగా మారుతుంది (లూకా 18:29, 30). ఎఫెసులో దొంగలు దోచుకోవడం ఆపి, ఉద్యోగం సంపాదించి, అవసరతలో ఉన్నవారికి ఇవ్వడంలో సహాయపడమని పౌలు చెప్పాడు (ఎఫెసీ. 4:28). దొంగిలించాలనే అక్కరకు ఇవ్వటం అనేది స్వస్థతయై యున్నది. ఇవ్వని ప్రజలు "దేవుడ్ని దోచుకొంటున్నారు." మలాకీ 3:8.

**రెండవ** హెచ్చరిక మనల్ని ఉలిక్కిపరుస్తుంది, కాని దానములివ్వడంలో సరైన ఉద్దేశాన్ని కలిగియుండు ప్రాధాన్యత కంటె ఇది మరింతగా నొక్కి ఒక్కాణిస్తుంది. మన కుడి చేయి ఏమి ఇస్తుందో మన ఎడమ చేతికి కూడా తెలియకూడదని మనం దానములిచ్చే విషయంలో రహస్యంగా ఉండాలని యేసు మనల్ని హెచ్చరించాడు. ఈ మాటను బట్టి యేసు ఉద్దేశమేమిటి? ఆయన మన కుడి మరియు ఎడమ చేతులను గూర్చి శ్రద్ధ కలిగియుండలేదని మనకు బాగా తెలుసు. ఇక్కడ మరలా ఆయన ఉద్దేశాలను చర్చిస్తున్నాడు. ఇవ్వటం కొరకైన మన ఉద్దేశం ఇతరులను మెప్పించుటకై ఉండకూడదని మనం గ్రహించాము; అయిననూ, మనమిచ్చే దానములను బట్టి మన మెప్పు కోసం ఇవ్వటాన్ని గూర్చి యేసు మనల్ని హెచ్చరించాడు. యేసు మనల్ని హెచ్చరించే సమస్య -స్వనీతి. మన స్వంత జ్ఞాపకశక్తిలో ప్రకటన దాచబడినప్పటికిని, మన పేరు ప్రకటింపడుటకై ఇచ్చే దానములు అవి మన తండ్రి చేత ప్రతిఫలాన్ని పొందవు. క్రైస్తవులమైన మనం మన స్వంత బహుమానాలను బట్టి మరియు ఇతర నీతికార్యాలను బట్టి మరింత స్వనీతిపరులంగా మారగలము. ఆత్మీయ ఎదుగుదలతో దేవుడు మనకు ప్రతిఫలమివ్వకుండా ఇది అడ్డుపడుతుంది. స్వనీతిపరుడైన వ్యక్తి పొందే ప్రతిఫలం ఏమిటంటే తమకు తామే మెల్లగా వారి వీపును తట్టుకోవడమై యున్నది (pat on the back). కొంతమంది ప్రజలు, ప్రశంసించే శ్రోతలను కనుగొనినప్పుడు తమపై మెప్పుపొందే పొరలను కప్పుకోవడానికి యిష్టపడతారు.

మన ప్రతిఫలం కొరకైన మూలం వలె ఇప్పుడు మనకు మూడు అవకాశాలున్నాయి. మొదటిగా, ఇవ్వటం కోసం సరియైన ఉద్దేశాన్ని కలిగియున్న సమయంలో మనం దేవుడ్ని ఆరాధించగలం మరియు "దేవునితో వెలుగులో నడచుట" అనే ప్రతిఫలాన్ని పొందగలం. 1 యోహాను 1:5. రెండవదిగా, ఇతరుల నుండి యోగ్యతను సంపాదించుటకు మరియు కొంతసేపు వారి మెప్పును పొందటం కోసం మనం ఇవ్వగలం. మన మూడవ అవకాశం ఏమిటంటే బహుశ మన తల్లిదండ్రులు మినహా ప్రతి ఒక్కరూ మనల్ని ద్వేషించటానికి కారణం "మనకు మనం మన వీపును తట్టుకోవడమే."

దేవుడిచ్చే ప్రతిఫలం ఏమిటి? ఈ ప్రశ్నకి జవాబు దేవునికి మనం చేసే ఆరాధనలో ఇవ్వడం అనే దానిని ఒక భాగంగా ఆయన ఎందుకు చేసాడు?" అనే ప్రశ్నకొచ్చే జవాబు ఒక్కటే. 2 కొరింథీ, ఎనిమిది మరియు తొమ్మిది అధ్యాయాల అభ్యాసం నుండి మనం కనుగొన్నది ఏమిటంటే, ఇవ్వడంలో స్వేచ్ఛా హృదయం కలిగియున్న వ్యక్తి తన జీవితంలో దేవుని కృపను కలిగియున్నాడు. అవసరతలో ఉన్న ప్రజలకు ఇవ్వడానికి దేవుడు అనేక బహుమానాలను కలిగియున్నాడు. ఆయన పేరట ఇచ్చుటకు మనం కృపాసహిత హృదయాన్ని కలిగియుంటే, అవసరతలో ఉన్న వారి యొద్దకు ఆయన బహుమానాలను మోసికొని వెళ్లుటకు ఆయన మనల్ని ఉపయోగించు కోగలడు. దేవుడు ఎన్నో బహుమానాలను కలిగియున్నాడు మరియు వాటి నిచ్చివేయుటకు ఆయన ఇష్టపడుతున్నాడు. ఆయన నామంలో తన బిడ్డలకిచ్చుటకై ఆయన ప్రేమించినదేనినైనా ఆయన ఇస్తాడు, గనుక ఆయన మనకు ప్రతిఫల మివ్వగలడు.

అయినప్పటికిని, దేవుడ్ని స్తుతించడానికి కాకుండా ఇతర ఉద్దేశాల కోసం మనం ఇచ్చేవారంగా ఉన్నట్లయితే, ఇతరుల కొరకు ఆయన బహుమానాలను మోసికొని వెళ్లేవారుగా మనల్ని ఆయన వాడకోలేడు. సరైన ఉద్దేశంతో యిచ్చే కార్యాన్ని మనం సాధకము చేసినప్పుడు, అది మన హృదయాన్ని మెత్త పరుస్తుంది. మన హృదయాలలో ఉన్న ఈ ప్రేమ నుండి అనేకమైన ఆరోగ్యకరమైన ఉద్రేక స్వభావాలను మనం అభివృద్ధి చేసుకుంటాము. మనం కండరాలను వృద్ధి చేసుకోవాలని కోరుకుంటే మనం భౌతిక వ్యాయామాలను చేస్తాము. ప్రేమ గల హృదయాన్ని మనం వృద్ధి చేసుకోవాలనుకుంటే, దేవుడు మాత్రమే చూడగలిగేటట్లు "రహస్యమందు" మనం ఇవ్వాలి. మరియు "రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును".

## చర్చ కోసం ప్రశ్నలు

1. "జాగ్రత్తపడుడి" అనే మాటతో ఆరో అధ్యాయాన్ని యేసు ఎందుకు ప్రారంభిం చాడు?
2. బయటకు కన్పించేలా మనం చేసే దానితో మన ఉద్దేశం ఏమి చేయాల్సి వుంది?
3. కార్యముల కంటె వైఖరులను యేసు ఎందుకు ఎక్కువగా పరిగణిస్తున్నాడు?

4. దానములివ్వడంలో ఉద్దేశం మరియు విలువ ఏమైయున్నది?
5. మనం భూమి మీద జీవిస్తుండగా దేవుని యొద్ద నుండి వచ్చే ప్రతిఫలం పరలోకంలో ఒక నిధిగా ఎలా మారుతుంది?
6. యేసు బోధలపై గూఢార్థాన్ని ఇచ్చేలా అపొస్తలుడైన పౌలును మనం ఎందుకు నమ్మాలి?
7. యెరూషలేములో ఉన్న పేద పరిశుద్ధులకు సహాయం చేయమని కొరింథీయులకు పౌలు ఆజ్ఞ ఇచ్చాడా?
8. ఏ భావంలో "నిష్కాపట్య దృష్టి"తో ఇవ్వడం అనేది జరగాలి?
9. మన గుణంలో ప్రేమను ఒక భాగంగా కలిగియుండే నిమిత్తం ప్రేమించుటకై మనమెందుకు నిర్ణయించుకోవాల్సిన అవసరం ఉంది?
10. సంఘ నాయకులు సభ్యులను ఇవ్వమని అడగటానికి ముందు ఏమి జరగాల్సిన అవసరత ఉంది?
11. ఇచ్చే కార్యక్రమం ఇచ్చేవాని యొక్క సరైన ఉద్దేశంతో జరిగినప్పుడు లాభాన్ని పొందు మూడు వర్గాలను గుర్తించండి.
12. నీ ఎడమ చేయి చేసేది నీ కుడి చేయికి తెలియనియ్యకుము అని మూడో వచనంలో యేసు చెప్పడంలో ఆయన భావం ఏమిటి?
13. ఒక స్వనీతిపరుడైన వ్యక్తి మాత్రమే పొందే ప్రతిఫలం ఏమిటి?
14. దానములివ్వడాన్ని జరిగించేటప్పుడు మన ప్రతిఫలం కొరకు ఉన్న మూడు సాధ్యమగు మూలములు ఏమిటి?